నమస్తే తెలంగాణ

జోగుళాంబ గద్వాల వనపర్తి

5 | మహబూబ్‌నగర్, బుధవారం 6 నవంబర్ 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

ఇంద్రేశ్వరాలయాన్ని పరిశీలిస్తున్న పురావస్తు అధికారులు

ఇంద్రేశ్వరాలయాన్ని పునఃనిర్మించాలి

- పురావస్తు పరి శోధకుడు ఈమని శివనాగిరెడ్డి

తాడూరు, నవంబర్ 5 : మండలంలోని ఇంద్రకల్ సమీపంలో ఉన్న కాక తీయుల కాలం నాటి ఇంద్రేశ్వరాలయాన్ని పునఃనిర్మించి భావితరాలకు అందించాలని పురావస్తు పరి శోధకుడు ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. నాగర్కర్నూల్‌కు చెందిన ప్రముఖ సాహిత్య అభిమాని జర్నలిస్ట్ ముచ్చర్ల దినకర్, కవి ఎదిరేపల్లి కాశన్న ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఇంద్రేశ్వరాలయాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రకల్‌లో గర్భాలయం, అర్థ మండపం, మహా మండపం తోపాటు ఉన్న ఇంద్రేశ్వరాలయం 700 ఏండ్ల నాటి కాకతీయ ఆలయ వాస్తు శిల్పానికి అద్దం పడుతుందన్నారు. ఆలయం విలువల ద్వారా శాఖలు శివలింగం దేవతలు మిగతా మండ పాలతో ఆటోనందులు చక్కటి మహి షాసురమర్దిని శిల్పాలు ఉన్నాయన్నారు. చరిత్రకు ప్రాధాన్యత గల ఈ శిల్పాలను భద్రపర్చి ఆలయాన్ని పునఃనిర్మించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఆయన వెంట తూం వెంక టేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు కొత్తపల్లి జానయ్య, తిరుపతయ్య, పలు వురు గ్రామ పెద్దలు ఉన్నారు.

పాంపాండ్‌ను పరిశీలిస్తున్న లోకాయుక్త కమిటీ సభ్యులు

ఫార్మా కంపెనీలకు దడ!

- పోలేపల్లి సెజ్ కంపెనీల తీరుపై లోకాయుక్త విచారణ
- కరెంట్ కనెక్షన్ ఫ్రీ, అక్రమ నీటి తరలింపుపై ఆగ్రహం
- ఉచిత కరెంట్‌తో రూ.లక్షలు సంపాదిస్తున్నారని మండిపాటు
- జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయంలో రికార్డుల పరిశీలన

జడ్చర్ల, నవంబర్ 5 : జడ్చర్ల సమీపంలోని పోలేపల్లి సెజ్‌లో ఫార్మా కంపెనీలకు కొంతమంది ప్రభుత్వ ఉచిత విద్యుత్‌తో పాటు కనెక్షన్లు పొంది అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్నట్లు లోకా యుక్త విచారణలో తేలింది. మంగళవారం జడ్చర్ల పోలేపల్లి ప్రాంతాల్లో లోకాయుక్త నియమించిన విచారణ కమిటీ వీటిని పరిశీలించింది. జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయంలో పోలేపల్లి సబ్జెక్టు సంబం ధించి ఫార్మా కంపెనీల వివరాలతో పాటు సమీప గ్రామాల్లోని వ్యవసాయ పొలాల వివరాలను సేకరించారు. అనంతరం పోలేపల్లి సెజ్ సమీపంలోని వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి పరి శీలించారు. ఫార్మా కంపెనీలకు సమీపంలోని ఒక్కొక్క వ్యవసాయ పొలంలో మూడు నాలుగు బోర్లను తవ్వి పొలాల్లోని పాంపాండ్లను నిర్మించి నీటిని నిల్వ చేసి ట్యాంకర్ల ద్వారా ఫార్మా కంపెనీలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్నేం డ్లుగా ఈ వ్యవ హారం గుట్టుగా సాగుతుండడంతో కొంతమంది లోకాయుక్తకు ఫిర్యాదు చేయగా సదరు అధికారుల బృందం విచారించింది. ఈ సందర్భంగా నీటిని అక్రమంగా తరలిస్తున్న ఒక ట్యాంకర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతేకాకుండా ఈ బోర్లకు ఉచిత కనెక్షన్లు ఎందు కిచ్చారంటూ విద్యుత్ శాఖ ఏఈని ప్రశ్నించారు. అయితే తాను కొత్తగా వచ్చానని చెప్పగా.. కొత్తగా వస్తే జీతం తీసుకోవా అంటూ లోకా యుక్త విచారణ బృందం ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంత పెద్ద ఎత్తున నీటి వ్యాపారం చేస్తూ ప్రభుత్వ సొమ్ము దుర్విని యోగం చేస్తుంటే ఎందుకు చర్యలు తీసు కోవడం లేదంటూ రెవెన్యూ అధికారులనూ ప్రశ్నించింది. ఈ తతంగం మొత్తాన్ని ఫొటోలు వీడియోలు తీసి రికార్డు చేశారు. సమీప పొలాల యజమానుల వివరాలతోపాటు ఎన్ని బోర్లు వేశారు? ఎంత నీటిని అమ్మి సొమ్ము చేసుకున్నారనే విషయాన్ని పరిశీలించారు. కొన్నేం డ్లుగా సాగుతున్న వ్యవహారంపై ఎంత విద్యుత్ భారం ప్రభుత్వంపై పడిందో ఆ లెక్కలన్నింటినీ తీయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

ఫార్మా కంపెనీల పరిశీలన..

పోలేపల్లి సెజ్‌లోని పలు కంపెనీలను విచారణ బృందం పరిశీలించింది. సమీప పొలాల నుంచి అక్రమంగా నీటిని తీసుకోవడమే కాకుండా.. కంపెనీ వ్యర్థాలను అడ్డగోలుగా పొలాల్లోకి.. చెరు వులు, కుంటల్లోకి వదులు తున్న వైనాన్ని కూడా పరిశీలించింది. అయితే లోకా యుక్త విచారణ బృందం వచ్చిందన్న విషయం తెలియగానే ఫార్మా కంపెనీలన్నీ గుట్టుగా నీటిని తరలించేందుకు ఏర్పాటు కాగా పోలేపల్లి మాజీ సర్పంచ్ ఏకంగా తన పొలంలో కిలోమీటరు దూరం వరకు వేసిన పైప్‌లైన్ ప్రాంతాలను పరిశీలించారు. అప్పటివరకు మీడియాను అనుమతించిన విచారణ బృందం ఫార్మా కంపెనీలకు వెళ్లగానే అక్కడి సిబ్బంది మీడియాను అడ్డుకున్నారు. మొత్తం మీద పోలేపల్లి ఫార్మా కంపెనీలకు అక్రమంగా నీటి తరలింపుతో ఇటు విద్యుత్‌శా ఖతోపాటు అటు రెవెన్యూ విభాగానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండిప డింది. భూగర్భ జలాలు కూడా భారీస్థాయిలో పడిపోయే ప్రమాదం ఉందని విచారణ కమిటీ ఆందో ళన వ్యక్తం చేసింది. కొంతమంది అక్రమంగా బోర్లు వేసి గత కొన్నేండ్లుగా రూ.లక్షలు సంపాదించినట్లు విచారణలో తేలడంతో ఏం జరు గుతుందో అని ఉత్కంఠ నెలకొన్నది. లోకాయుక్త విచారణ బృందం వచ్చిందని తెలియగానే జడ్చర్ల తోపాటు మిగతా చోట్లా అంత గప్‌చుప్ అయ్యారు. ఈ విచారణలో విచారణ అధికారి మ్యాథ్యూ కోశీతోపాటు శివప్రసాద్, రామ్‌రెడ్డి ఉన్నారు.

అక్రమ నీటి తరలింపు నిజమే : విచారణ కమిటీ వెల్లడి

జడ్చర్ల సమీపంలోని పోలేపల్లి ఫార్మా కంపెనీలకు సమీప పొలాల నుంచి దాదాపు 20నుంచి 25 బోర్లు వేసి పెద్దపెద్ద నీటి ట్యాంకులను ఏర్పాటు చేసి ప్రతిరోజూ ట్యాంకర్ల ద్వారా నీటిని అక్రమంగా తరలిస్తున్నట్లు తమ విచారణలో తేలిందని లోకా యుక్త విచారణ కమిటీ అధికారి మ్యాథ్యూ కోశీ వెల్లడించారు. జడ్చర్లలోని తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ పోలేపల్లి సెజ్‌లోని ఫార్మా కంపెనీలకు నిబంధనలకు విరుద్ధంగా నీళ్లను తరలిస్తున్నారని ఫిర్యాదులపై విచారణ చేయ డానికి వచ్చామన్నారు. సెజ్ సమీపంలో పొలాల్లో దాదాపు 20నుంచి 25 దాకా బోర్లను వేసి వాటికి ఒకే కరెంట్ కలెక్షన్ తీసు కొని మూడు నాలుగు నీటి కుంటలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ట్యాంకర్లను సర ఫరా చేస్తున్నారని తేలిందన్నారు. గతంలో మహబూ బ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ఐదు గురు అధికారుల కమిటీ విచారణ జరిపి దాదాపు 13 బోర్లను సీజ్ చేసిందని.. అయితే ఆ బోర్లన్నీ నడుస్తున్నాయని దాంతో పాటు మరికొన్ని బోర్లు వేసి భూగర్భ జలాలను పెద్ద ఎత్తున బయటికి తీసి కంపెనీలకు అమ్ముకుంటున్నారని చెప్పారు. ఓ ఫార్మా కంపెనీకి మాజీ సర్పంచ్ ఏకంగా కిలో మీటరు వరకు పైప్‌లైన్ వేసి నీటిని తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేస్తామని అయితే విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన ఆ శాఖ, ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అన్ని బోర్లు వేయడానికి రెవెన్యూ అధికారులు పర్మిషనెలా ఇచ్చారో కూడా తేలాల్సి ఉందన్నారు. సమా వేశంలో లోకాయుక్త విచారణ కమిటీ సభ్యుడు శివప్రసాద్ రామ్‌రెడ్డి ఉన్నారు.

వాటర్ ట్యాంక్ వద్ద తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ఎదురుచూస్తున్న గ్రామస్తులు

మల్లేశ్వరంలో దాహం.. దాహం

- మూడు రోజులుగా నిలిచిన మిషన్ భగీరథ నీటి సరఫరా
- పట్టిం చుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

పెంట్ల వెల్లి, నవంబర్ 5 : తలా పున కృష్ణా నది ప్రవహిస్తున్నా తాగునీటి కోసం మల్లేశ్వరం గ్రామస్తులు ఎన్నో ఏండ్లుగా పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామంలో తాగునీటి కోసం బోర్లు వేయిద్దామంటే చుట్టూ బండ రాళ్లు ఉండడంతో అర కొర నీటితో అవస్థలు తప్పడం లేదు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ పుణ్యమా అని మిషన్ భగీరథ పథకంలో ఆ గ్రామంలో తాగునీటి కష్టాలు పోయాయి అనుకుంటే.. అంతలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా మళ్లీ తాగునీటి ఇబ్బందులు ఏర్పడిన పరిస్థితి నెల కొంది. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ ద్వారా గ్రామంలో తాగునీటి సర ఫరా నిలిచి పోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామస్తులు మహిళలు ఉదయం నుంచే గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఖాళీ బిందెలతో నీటి కోసం ఎదురు చూడక తప్పడం లేదు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులను కోరు తున్నా ఎవరూ పట్టిం చుకోవడం లేదు. ఇదే విషయమై ఎంపీడీవో దేవేందర్‌ను వివరణ కోరగా గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నా విషయం నా దృష్టికి వచ్చింది. వెంటనే మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుం టామని వివరించారు.

కల్వకుర్తిలోని పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

- కల్వకుర్తిలో విద్యార్థుల మానవ హారం, రాస్తా రోకో

కల్వకుర్తి, నవంబర్ 5 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు చెల్లించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు మానవహారం నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు చెల్లిం చకపోవడంతో పేద విద్యార్థులు చదు వుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని, లేకుంటే ఆందో ళనలు తీవ్రతరం చే స్తామని హెచ్చరించారు.

రాస్తా రోకోతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు వెంటనే అక్కడికి చేరు కొని విద్యార్థులతో మాట్లాడి రాస్తారోకో విర మింపజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకుల తోపాటు వివిధ కళా శాలల విద్యార్థులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులివ్వాలని తాసీల్దార్ కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారులు

కల్యాణలక్ష్మి చెక్కులు ఇప్పించండి

- కలెక్టర్‌ను కలిసిన లబ్ధిదారులు

గట్టు, నవంబర్ 5 : తమకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే ఇప్పించాలని గంగిమాన్‌దొడ్డి, ఇందువాసి, బలిగేరలకు చెందిన లబ్ధిదారులు నిర్మలమ్మ, తారమ్మ, మరియమ్మ, సువార్తమ్మ మంగళవారం కలెక్టర్ సంతో ష్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. అంతకు ముందు వారు తాసీల్దార్‌ను కలువగా ఎమ్మెల్యే ద్వారానే చెక్కులు పంపిణీకి చర్యలు తీసుకుం టామని, అంతవరకు ఆగాల్సిం దేనని చెప్పారు. తాసీల్దార్‌ను వివరణ కోరగా మిగిలిన చెక్కులను వీలైనంత త్వరలో ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేస్తామన్నారు.

గ్యారెంటీలు గోవిందా!

- గొర్లు ఉన్నాయా.. బర్లు ఉన్నాయా..?
- కారుందా.. బైక్ ఉందా..?
- ఆస్తి, ఆదాయం ఎంత?
- ఐదేం డ్లుగా ప్రభుత్వం నుంచి లబ్ధి పొందారా?
- ఇంటింటి సర్వేతో అంతా బట్టబయలు..
- సమగ్ర కుటుంబ సర్వేపై జనం అను మానాలు
- కేసీఆర్ హయాంలో ఒకే రోజు సమగ్ర సర్వే..
- వ్యక్తిగత వివరాల జోలికి వెళ్లని బీఆర్‌ఎస్ సర్కారు

మహబూబ్‌నగర్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి సర్వేపై ప్రజల్లో అనేక అనుమానాలు కలిగిస్తున్నాయి. కులం, ఆస్తులు, ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వివరాలతోపాటు వ్యక్తిగత ఆదాయ వివరాలు అన్నింటినీ లెక్కించి ఇందులో పొందుపరుస్తున్నారు. ఇదే గనుక జరిగితే చివరకు గ్యారెం టీలకు పని కిరావని తేల్చేలా ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. పేదలను తప్పిస్తే అంతంత మాత్రంగా ఆదాయం ఉన్న మధ్య తరగతి వర్గాల ప్రజలు హుందాగా బతికేందుకు ఇంటిల్లిపాది కష్టపడి పనిచేస్తున్నారు. అయితే ఈ వివరాలన్నీ ప్రభుత్వం సేకరిస్తుండడంతో వారందరూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు దూరమయ్యే పరిస్థితి ఉంది. 11 నెలల కిందట ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఆ హామీలు అమలు చేయక పోగా తాజాగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పేరుతో వివరాలను సేకరించేందుకు సిద్ధమైంది. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వేకు ప్రత్యేకా ధికారులను నియ మించి ఎన్యుమరేటర్లను కూడా సిద్ధం చేశారు. జిల్లాల వారీగా సిబ్బందిని సర్వేకు కేటా యించి సర్వే ఎలా చేప ట్టాలి ఏఏ అంశాలపై సర్వే చేయాలి అనే అంశాలపై పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఒకే రోజు కుటుంబ సమగ్ర సర్వేను చేపట్టి రికార్డు సృష్టించగా అప్పట్లో చేపట్టిన సర్వే కేవలం కుటుంబ సమగ్ర వివరాలు మాత్రమే సేకరించింది. వారి వ్యక్తిగత అంశాల జోలికి వెళ్ల లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో అన్ని వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వేపై ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అనేక విమర్శలు వస్తుండడంతో జనంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కుటుంబ సర్వేలో పొందుపరిచిన అంశాలు అన్నింటినీ లెక్కిస్తే ప్రభుత్వం ఇచ్చే ఏ ఒక్క గ్యారెంటీకి కూడా అర్హులయ్యే పరిస్థితి కని పిం చడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా కులం, ఆదాయం, పశు సంపద వాహనాలు, స్థిర చరాస్తులతోపాటు వ్యక్తిగత ఆదాయాలు, అప్పులు అన్ని వివరాలు బహిర్గతం చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం నివాసం ఉన్న ఇల్లు ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆస్తులు వ్యవసాయ పొలాలు కౌలుకు తీసుకున్న పంట పొలాలు ప్రభుత్వ నుంచి పొందిన లబ్ధి వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు ఇందులో పొందుపరిచిన వివరాలు అన్ని చెబుతారా? నిరాకరిస్తారా? మరోవైపు మధ్యతరగతి ఎగువ తరగతికి చెందిన కుటుంబాలు తమ ఆస్తులు, అంతస్తులు వివరాలు చెప్పేందుకు నిరాకరించే అవకా శాలు ఉన్నాయి. మరోవైపు కొంతమంది రైతులకు ఇప్పటికీ భూమి సాగు చేసుకుంటున్న ధరణి సమస్యల వల్ల పాస్‌బుక్కులు రాలేదు. మరి కొన్ని చోట్లా కోర్టు కేసులు నడుస్తున్నాయి. దీనిపై క్లారిటీ లేదు. అనేక అనుమానాల మధ్య సాగుతున్న ఈ సర్వే సాఫీగా సాగుతుందా లేదా అనే అను మానాలు వ్యక్తమ వుతున్నాయి.

ఆదాయ వివరాలు అన్ని చెప్పాల్సిందే..

కాంగ్రెస్ సర్కారు చేప డుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పొందుపరిచిన వివరాల్లో ఆస్తులు, అంతస్తులు, అప్పులు ఇతర వ్యక్తిగత వివరాలు చాలానే ఉన్నాయి. కుటుంబ సభ్యులు చేసే పని వారి వేతనంతో పాటు ఇతర వ్యక్తిగత అంశాలన్నీ ఈ సర్వేలో చెప్పాల్సిందే. దాదాపు 75 అంశాల్లో ఎన్యుమరేటర్లు ప్రజలను ప్రశ్నించి వివరాలు సేకరించే అవకాశం ఉన్నది.

పదేండ్లలో పెరిగిన వ్యక్తిగత ఆదాయం..

తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజల ఆదా యాలు గణనీయంగా పెరిగాయి. అంతేకాకుండా సమా జంలో గౌరవంగా బతికేస్థాయి కూడా వచ్చింది. సాగు, తాగు నీటిపై ప్రభుత్వం పెట్టిన శ్రద్ధ వల్ల వలసలు ఆగిపోయి ఉన్న ఊర్లోనే ఉపాధి పెరిగేలా చేసింది. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వలస వచ్చే పరిస్థితి ఉండేది. దీనివల్ల చాలామంది ప్రభుత్వం నుంచి లబ్ధి పొందు తూనే తమ వ్యక్తిగత

సంపదను సృష్టించుకున్నారు. వ్యవసాయ దారులు రైతుబంధు లాంటి పథకాల వల్ల దిగుబడి పెరిగి ప్రభుత్వ మద్దతుధరతో ధాన్యం అమ్మి కాస్తోకూస్తో వెనుకేసుకున్నారు. కులాలవారీగా ప్రోత్సాహం లభించడంతో గొల్లరైలు, బర్రెలు, పశుసంపద కూడా గణనీయంగా పెరి గింది. ఇక మధ్య తరగతి ప్రజలు ఉపాధి అవకాశాలు పెరిగి ఇంట్లో ఉన్న అందరూ కష్టపడి సంపాదించే స్థితికి చేరుకున్నారు. అయినా అప్పటి ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కోత పెట్టలేదు. అడిగినా.. అడగకున్నా అన్నీ సమకూర్చింది. అయితే కేసీఆర్ ప్రభుత్వం కన్నా ఎక్కువ ఇస్తామని ఆశచూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 11 నెలల్లోనే హామీలను తుంగలో తొక్కింది. పైగా సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఈ వివరాలను తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు కారని తేల్చేందుకు సిద్ధమైనట్లు ప్రభుత్వం పూనుకుందని పలు వురు విమర్శలు చేస్తున్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేపై ప్రజల అనాసక్తి..

సమగ్ర ఇంటింటి సర్వే పేరుతో గత నెలలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా మున్సిపాలి టీలను గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి వివరాలు సేకరించింది. అయితే అప్పట్లో అడిగిన వివరాలు మామూలుగా ఉండడంతో జనం ఈ వివరాలన్నీ వెల్ల డించారు. ప్రస్తుతం చేప డుతున్న సర్వేలో కులం గోత్రంతో పాటు అన్ని రకాల వ్యక్తిగత వివరాలు కుటుంబ వివరాలు కూడా తెలియ జేయాల్సిందే.. ఇదే గనక జరిగితే పేదవర్గాలు తప్పించి మధ్య తరగతి వర్గాలు సంక్షేమ కార్యక్రమాలకు పూర్తిగా దూరమయ్యే పరిస్థితి ఉంది. చాలామంది సొంతిల్లు లేకుండా అదే ఇండ్లలో తమకున్న సంపాదనతో జీవిస్తున్నారు. పేరుకే అద్దెఇల్లు అయినప్పటికీ అన్ని వసతులు సమకూర్చుకున్నారు. పిల్లలను మంచి స్కూళ్లకు పంపించి ఒక పూట పస్తులున్నా మంచిగా చదువులు చదివిస్తున్నారు. ఇవన్నీ వివరాలు సర్వేలో వస్తే ఈ కుటుం బాల పరిస్థితి దారుణంగా ఉంటుంది. టీవీ, బైకు ఇతర వ్యక్తిగత ఉపాధి అవకాశాలన్నీ పొందుపర్చాలి. అప్పులు కూడా వెల్ల డించాలి. సర్వే మధ్యతరగతి ప్రజలకు ఆశని పాతంలా తయారైందని అంటున్నారు. ఇక ఉన్నత కుటుంబాలు ఈ సర్వేలో వివరాలు అందిస్తే ఇక అంతే సంగతులు. అని పన్నుల రూపేణా.. ఇతరత్రా మార్గాల ద్వారా ముక్కు పిండి వసూలు చేసే అవకా శాలు మెండుగా ఉన్నాయి.

వలసల డాటా బహిర్గతం చేస్తారా..?

కుటుంబ సర్వేలో వలసలు వెళ్లిన అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఇది మంచి పరిణామమే. అయితే ఉమ్మడి జిల్లాలో వలసలు తగ్గుముఖం పట్టి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మళ్లీ వలసలు పెరిగాయి. ప్రభుత్వ విధానంలో తేడా రావడంతో చాలామంది బతుకు దెరువు కోసం వలసబాట పట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది వలసలు వెళ్లిన పరిస్థితి ఉంది. కుటుంబ సర్వేలో ఎంతమంది వలస వెళ్లారు అనే విషయం తేలనున్నది. ఈ వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసే దమ్ముందా అని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద కుటుంబ సర్వే జనం లోపల అనేక భయాందో ళనలు కలి గిస్తున్నాయి. గ్యారెం టీలను మంగళం పాడడానికి వారి వ్యక్తిగత వివరాలు సేకరిస్తుందని బీఆర్‌ఎస్ నేతలు బహిరంగంగానే ఆరో పిస్తున్నారు.

సెల్‌ఫోన్ల రికవరీలో గద్వాలకు ఐదో స్థానం

- ఐటీ సెల్ ఇన్‌చార్జి ఎస్సై రజిత, జడ్చర్ల సీఐని అభినందించిన డీజీపీ జితేందర్

గద్వాల అర్బన్, నవంబర్ 5 : అప హరించిన, పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల రికవరీలో జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు ఉత్తమ ప్రతిభ కనబర్చడంపై డీజీపీ జితేందర్ అభినందించారు. సెల్‌ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో 5వ స్థానంలో నిలిచిన ఐటీ సెల్ ఇన్‌చార్జి ఎస్సై రజితను మంగళవారం హైదరా బాద్‌లో డీజీపీ ప్రత్యేకంగా సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. ఏడాదిన్నర కాలంలో జిల్లాలో 948 సెల్‌ఫోన్లను గుర్తించి యజమానులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌లో బ్లాక్ చేసి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

జడ్చర్లకు ఆరోస్థానం

జడ్చర్ల, నవంబర్ 5 : సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 459 మంది మొబైల్ ఫోన్లను కనుగొని యజమానులకు అందించినందుకుగానూ జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు రాష్ట్ర స్థాయిలో ఆరో స్థానం దక్కింది. ఇందుకుగానూ సీఐ ఆది రెడ్డిని డీజీపీ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

విజేత పాలమూరు

- రన్నర ప్‌గా హైదరా బాద్ బాలురు, ఖమ్మం బాలికల జట్లు
- ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

మహబూబ్‌నగర్ బాలికల జట్టుకు షీల్డ్ అందజేస్తున్న శాట్ చైర్మన్, ఎమ్మెల్యే

మూసా పేట(అ డ్డాకుల), నవంబర్ 5 : రాష్ట్ర స్థాయి కబడ్డీ విజేతగా పాల మూరు బాల బాలికల జట్లు నిలిచాయి. రన్నర ప్‌గా హైదరా బాద్ బాలుర జట్టు, ఖమ్మం బాలికల జట్లు నిలిచాయి. అడ్డాకుల మండలం రాచాలలో మూడు రోజులుగా నిర్వ హిస్తున్న అండర్-17, 19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ముగిశాయి. విజేత జట్లకు సాట్ చైర్మన్ శివసేనారెడ్డి.. ఎమ్మెల్యే మధుసూద న్‌రెడ్డి, డీఈవో రవీందర్‌తో కలిసి షీల్డులు, మెడల్స్, ప్రశంసా పత్రాలు, నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసు కొస్తున్న నూతన స్పోర్ట్స్ పాలసీతో క్రీడాకారులకు భవి ష్యత్తులో మంచి రోజులు వస్తాయని, ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికీ స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు వస్తాయని, అందుకే విద్యార్థులు చదు వుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. అనంతరం మూసాపేట మండలంలోని వేముల గ్రామంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాలీబాల్ స్టేడియాన్ని శివాసేనారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, ఎంఈవో కురు మూర్తి, పీఈటీలు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్‌లు, క్రీడాకారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



స్వామి వారి ఆభరణాలు

అలంకారప్రియా కురుమూర్తి రాయ

- నేడు స్వామి అలంకారోత్సవం
- ఆత్మకూరు బ్యాంక్‌లో స్వర్ణాభరణాలకు పూజలు
- ఆలయం వరకు ఊరేగింపునకు ఏర్పాట్లు

ఆత్మ కూరు, నవంబర్ 5 : తెలంగాణలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా కొనసా గుతున్నాయి. వేడుకల్లో ప్రధాన ఘట్టమైన అలంకార మహోత్సవం బుధవారం జరగనున్నది. ఆత్మ కూరు సంస్థానా ధీశులు ముక్కెర వంశస్తులు బహూకరించిన బంగారు ఆభరణాలను స్వామివారికి అలంకరించడం ప్రత్యేకత. శతా బ్దాల నుంచి బ్రహ్మోత్సవాలకు, ఆత్మకూరుకు ఎనలేని అనుబంధం ఉన్నది. సంస్థానాధీశుల కాలం నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ ప్రధాన ఘట్టాలన్నీ ఆత్మ కూరు నుంచే నిర్వహిస్తూవచ్చారు. అలంకార మహోత్సవంలో భాగంగా ఆత్మకూరు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి ఆరం భమయ్యే వేడుకను తిల కించేందుకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు. బ్యాంకు సుర క్షిత లాకర్‌లో భద్రపరిచిన స్వామి స్వర్ణాభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బయ టకు తీసుకొస్తారు. బ్యాంకు నుంచి కురు మూర్తి కొండకు చేరే వరకు నిర్వ హించే ఆభరణాల ఊరేగింపులో గ్రామ గ్రామానా ప్రజలు నీరాజనాలు పలుకుతారు. ఆత్మకూరు సంస్థానాధీశులైన ముక్కెర వంశరా జులు కురు మూర్తి స్వామి, లక్ష్మీదేవీలకు చేయించిన ఆభరణాల తోపాటు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి చేయించిన ఆభర ణాలనూ శోభాయా త్రగా కొండ మీదకు చేర్చనున్నారు.

ఆనవాయితీగా ఆభరణాల ఊరేగింపు..

ఆత్మ కూరు ఎస్‌బీఐలో భద్రపరిచిన స్వర్ణాభర ణాలను దేవా దాయ శాఖఆధ్వర్యంలో ప్రజా ప్ర తినిధులు, అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు తీసు కొస్తారు. స్థానిక విశ్వకర్మలు గాడి వంశస్తులు స్వర్ణాభర ణాల పెట్టెను తలపై పెట్టుకొని పోలీసుల బందోబస్తు మధ్య పట్టణంలో ఊరేగింపు నిర్వ హిస్తారు. చెరు వుకట్టపైకి చేరగానే చెరు వులోని పర మేశ్వరస్వామికి అభిముఖంగా ఆభర ణాలను ఉంచి పూజలు చేస్తారు. పూజల అనంతరం ఆభర ణాల పెట్టె ఆత్మ కూరు నుంచి కొండగట్టుకు బయలుదేరు తుంది. ఆత్మ కూరు నుంచి దుప్పల్లి మీదుగా ఊరేగింపు కొనసాగుతుంది. కురుమూర్తిరాయుడి సోదరుడైన బుగులు రాయుడు వెలి సిన దుప్పల్లిలో పూజలందుకొని సంస్థానా ధీశులైన అమ్మా పురం రాజా స్వగృహానికి ఆభర ణాలు చేరుకుంటాయి. రాజావారి స్వగృహంలో ఆభర ణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి సంస్థానాధీశులు ఆధ్వర్యంలో ఆభరణాలను కొండపైకి చేరుస్తారు. బ్రహ్మోత్సవాల్లోని ఘట్టాలన్నీ ఆది నుంచి ఆచార వ్యవహారంగానే కొనసాగుతున్నాయి. చిన్న చింతకుంట పల్లమర్రి గ్రామం నుంచి మ్యాదర్లచే చాట తయారీ, అప్పంపల్లి గ్రామం నుంచి కుమ్మరులచే కలికుండ, అమరచింత నుంచి పద్మశాలీలచే పట్టువస్త్రాలు, వడ్డేమాన్ గ్రామం నుంచి దళితులచే ఉద్దాల పాదుకల ఏర్పాట్లన్నీ ఆచార వ్యవ హారంగానే కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని ఆత్మకూరు పట్టణం శోభాయమానంగా ముస్తా బైంది. నాలుగు రోజుల ముందుగానే సందడి మొదలవ్వడంతో కురు మూర్తి జాతర శోభ సంతరించుకుంది. ఇదిలా ఉండగా అలంకార మహోత్సవాన్ని శోభాయమానంగా నిర్వ హించేందుకు మున్సిపాలిటీ ప్రతినిధులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. సీఐ శివకు మార్, ఎస్సై నరేందర్ నేతృత్వంలో పోలీసులు రెండం చెల బందోబస్తు నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు.



ఆలయంలోని కురుమూర్తిస్వామి